
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 303 | ఆదివారం 31 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా

- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధిస్తోంది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సవాల్
- కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు నిజాలు తెలియాలని
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తా
- రేవంత్ ప్రభుత్వం నడుపుతున్నారా..?, సర్కస్ కంపెనీ నడుపుతున్నారా..?

# చర్చను తప్పుదోవ పట్టించొద్దు



సీబీఐ కావాలా..? సీబీసీఐడీ కావాలా..?

ఏ విచారణ కావాలో తేల్చుకోండి

హరీష్ రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది: ముఖ్యమంత్రి రేవంత్

'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది

వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై తెలంగాణ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత హరీష్ రావు అసంపూర్తి - మిగతా3లో

# జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది
- ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం
- ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం(ఆగస్టు 30) జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేసిన అన్ని ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించి ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు అయా జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ఎన్నికల. సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని పేర్కొంది. సెప్టెంబరు 6వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ కోరింది. అలాగే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు - మిగతా3లో

# మీ పనితీరు సూపర్!

## మంత్రి లోకేశ్‌కు ఆస్ట్రేలియా పిలుపు

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 31):**

విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు శ్రీకారం చుట్టిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఆస్ట్రేలియా నుంచి పిలుపు వచ్చింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్)లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేష్ కు ప్రత్యేక ఆహ్వానం పంపింది. ఈ మేరకు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ ను కోరింది. గత 20 ఏళ్లలో భారతదేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని, 2001లో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు కూడా లో భాగస్వాములయ్యారని వెల్లడించింది. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఏపీ అభివృద్ధి ప్రాధాన్యతలు.. ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వాకల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుంది.



# పులివెందులకు వైఎస్ జగన్

## మూడు రోజుల పాటు అక్కడే బస

## 2న నిర్వహించనున్న దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 31):**



వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రోజుల పాటు పులివెందులలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 2న నిర్వహించనున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. పులివెందుల నివాసం నుంచి బయలుదేరి ఉదయం 7.15 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు.. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి లింగాల మండలం అంబకపల్లి చేరుకుని గంగమ్మకుంట వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు, అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం పులివెందుల చేరుకుని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. బుధవారం ఉదయం 7 గంటలకు పులివెందుల నుంచి తిరుగి బెంగుళూరు వెళ్తారు.

# జెండా కర్రే ఆయుధం

- ప్రజాస్వామ్యంలో హింస పనిచేయదు
- గుండెల నుంచి వచ్చే మాటే తూటా కావాలి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ జనసైనికులకు పిలుపు
- అలా చేస్తే కచ్చితంగా మార్పు వస్తుంది
- పార్టీ సభ్యత్వ నమోదు కోసం దసరా తర్వాత త్రిశూల్ పేరుతో కార్యక్రమం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖ**

ఆంధ్రప్రదేశ్‌కు స్థిరత్వం కావాలని, కూటమి సర్కారు బలంగా ఉండాలని కోరుకుంటున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏమైనా తప్పులు చేస్తే ప్రజలు, రాష్ట్రం నష్టపోతుందని హెచ్చరించారు. మళ్లీ అరాచక పాలన, చీకటి రోజులు వస్తాయని అన్నారు. జనసేన సిద్ధాంత ఆధారిత పార్టీ అని పవన్ కల్యాణ్ అన్నారు. అందరిలాగే తాను కూడా కష్టాల కొలిమి నుంచే వచ్చానని తెలిపారు. విశాఖ వేదికగా విశాఖ మున్సిపల్ స్టేడియంలో 'సేనతో సేనాని' పేరుతో మూడు రోజులపాటు జరిగిన జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు ముగిశాయి. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. నాయకులనే వారు కింద నుంచే రావాలని సూచించారు. తాము ప్రజాక్షేమం కోరుకుంటున్నాయని, భయపడేది ఉండదు పోరాటాలే ఉంటాయని అన్నారు. పేరంటాలకు వెళ్లాలి, అదే సమయంలో పోరాటాలు చేయాలని మహిళ కార్యకర్తలకు సూచించారు. వేదికపైన ఉన్న నాయకులకు కార్యకర్తల విలువ తెలియాలనే - మిగతా3లో

# వైసీపీ ఉక్కు రాజకీయం

**విశాఖపట్టణం :** ఏ రాష్ట్రంలోనైనా సరే ప్రతిపక్షాలు బలపడేది ప్రజా ఉద్యమాల ద్వారానే. ఇది చాలాసార్లు రుజువైన విషయం. ఏపీలో 2024 తర్వాత విపక్షాలకు కలిసివచ్చిన అలాంటి అంశాలు చాలా తక్కువ. చేసిన కొద్దిపాటి ఉద్యమాలు నిరసనలు రాష్ట్రం మొత్తాన్ని కదిలించే అంశాలు కావు. కొన్ని ముఖ్యమైన అంశాలు అలాంటివి దొరికినా వాటిని విపక్షాలు సరిగ్గా వాడుకోలేదనే చెప్పాలి. అలాంటి వాటిలో రాయలసీమ మామిడి రైతుల ఆందోళన, నెల్లూరు జిల్లా కర్రేడులో భూములు కోల్పోతున్న గ్రామస్తుల నిరసన, పెరిగిపోయిన విద్యుత్ బిల్లుల అంశాల వంటివి ముఖ్యం. ఇలాంటి ముఖ్యమైన అంశాలపై ఇంతవరకు విపక్షాలు కలిసికట్టుగా ముందుకు దిగిన ఉద్యమాలు లేనే లేవు. పోనీ ప్రధాన విపక్షాలుగా భావించే పార్టీలు ఒంటరిగానన్నా ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో ఉద్యమానికి దిగాయా అంటే అదీ లేదు. అలాంటి తరుణంలో ప్రధాన విపక్షం వైసీపీకి ఒక ముఖ్యమైన ఆయుధంలా మారే ఛాన్స్ " విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ " అంశం ద్వారా వస్తోంది.'ఆంధ్రుల హక్కు -విశాఖ ఉక్కు' నినాదంతో ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు ప్రైవేటుపరం కాబోతున్న సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ఒకపక్క స్టీల్ ప్లాంట్‌ని ఆదుకుంటామని చెబుతున్న కేంద్రం మరోవైపు "పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి" గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని చెబుతోంది. దీంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కార్మికులలతోపాటు సగటు తెలుగువాడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అయిపోతుందన్న నమ్మకానికి దగ్గరవుతున్నారు. ప్రతి నెల వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో పాటు తాజాగా 32విభాగాలను ప్రైవేట్‌పరం చేశారంటూ వస్తున్న వార్తలు ఏళ్ల తరబడి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగుల నమ్మకంపై దెబ్బకొడుతున్నాయి. అయితే ప్రైవేటు పరం కాకుండా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి అనేది వాస్తవం అని వామపక్ష నేతలు చెప్తున్నారు.



ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికి బలం సరిపోవడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమించడానికి విపక్ష వైసిపికి ఇది అద్భుతమైన అవకాశమని ఎనలిస్టులు చెప్తున్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వారు చెప్పినట్టుగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం నెమ్మదించింది. ప్రవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోకపోయినప్పటికీ దానిపై ముందుకు కూడా వెళ్లలేదు. కాబట్టి ఐదేళ్లు స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం అనే క్లయిమ్ వైసిపి నేతలు చేసుకుంటున్నారు. ఇప్పుడు దాన్ని ఆధారంగా చేసుకుని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులతో కలిసి ఉద్యమించే అవకాశం వైసీపీకి ఉంది. నిజంగా అలా చేస్తే ప్రజల్లో పార్టీ ఇమేజ్ కూడా పెరుగుతోంది. కానీ రాష్ట్రంలో తన ప్రత్యర్థులతో కలిసి ఉన్న బిజెపికి ఉప రాష్టపతి ఎన్నికల్లో కేంద్రంలో మద్దతిచ్చిన వింత పరిస్థితి వైసిపిది. చంద్రబాబు, పవన్ పై ఒంటికాలిపై లేచే జగన్మోహన్ రెడ్డి బీజేపీపై అంతే తీవ్రంగా ఈ అంశంపై పోరాడగల ధైర్యం చేస్తారా అనేది రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఈ మూడు ప్రస్తుతం ఆంధ్రుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్నవి. అమరావతిపై వైసీపీ ఇప్పటికీ అస్పష్టమైన స్టాండ్ తోటే ఉంది . పోలవరం నిర్మాణాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్ల వెనక తీసుకుపోయిందంటూ టిడిపి పదే పదే ఆరోపణలు చేస్తున్నా దానికి సరైన కౌంటర్ వైసీపీ నుంచి రావడం లేదు. ఇక వారికి మిగిలింది వైజాగ్ స్టీల్ ప్లాంట్. కూటమి నేతల అస్పష్ట ప్రకటనల మధ్య స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం విపక్షాలు ఉద్యమిస్తే కచ్చితంగా ప్రజలు మద్దతు వారికి ఉంటుంది. మరి ఇలాంటి అవకాశాన్ని వైసిపి ఏ మాత్రం వాడుకుంటుందో చూడాలి అంటున్నారు ఎనలిస్ట్ లు.

# రామాయం పట్నం దిశ తిరిగినట్టే

**ఒంగోలు :** దేశంలో ఇంధన డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారీ ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో ఒక అత్యాధునిక చమురు రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వ రంగ సంస్థ యోచిస్తోంది. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం పరిశీలిస్తోంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగ దారు దేశం మనదే. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్ 2.5 మిలియన్ బ్యారెల్స్ పెరుగుతుందని అంచనా వేయగా, అందులో కేవలం భారత్‌లోనే రోజుకు 1 మిలియన్ బ్యారెల్స్ డిమాండ్ పెరగనుందని బీపీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ఖన్నా సోమవారం జరిగిన సంస్థ వార్షిక వాటాదారుల సమావేశంలో తెలిపారు. ఈ భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే బీపీసీఎల్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. "భారత్ వృద్ధి సామర్థ్యాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో కొత్త రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని బీపీసీఎల్ ఆలోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్ పూర్వ కార్యకలాపాలు ఇప్పటికే కొనసాగుతున్నాయి" అని సంజయ్ ఖన్నా అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, సామర్థ్యాన్ని ఆయన వెల్లడించనప్పటికీ, గతంలో సంస్థ యాజమాన్యం ఇచ్చిన సమాచారం ప్రకారం... ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఈ యూనిట్ నిర్మాణానికి సుమారు రూ.95,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ వ్యూహాత్మక పెట్టుబడి బీపీసీఎల్ పెట్రోకెమికల్ వ్యాపార సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, భారతదేశాన్ని ప్రపంచ రిఫైనింగ్, పెట్రోకెమికల్ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని ఖన్నా వివరించారు. బీపీసీఎల్ రాబోయే 50 ఏళ్ల అవసరాలను తీర్చడానికి 'ప్రాజెక్ట్ ఆస్పైర్'ను చేపట్టింది. ఈ ప్రాజెక్టులో రిఫైనింగ్, మార్కెటింగ్, అప్‌స్ట్రీమ్ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, పెట్రోకెమికల్స్, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్స్, గ్యాస్ రంగాల్లోకి అడుగుపెట్టనుంది. "ఇది



కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక సరికొత్త ఆలోచన" అని ఆయన పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం కేవలం 3.8 మిలియన్ టన్నుల ముడి చమురును పెట్రోల్, డీజిల్‌గా మార్చే ఒకే ఒక రిఫైనరీతో ప్రారంభమైన బీపీసీఎల్, ఇప్పుడు 40.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మూడు రిఫైనరీలను కలిగి ఉంది. 50 ఏళ్ల క్రితం 3.6 మిలియన్ టన్నుల ఉత్పత్తులను విక్రయించిన సంస్థ, ఇప్పుడు 52.4 మిలియన్ టన్నులకు పైగా పెట్రోలియం ఉత్పత్తులను అందిస్తోంది. "అప్పట్లో మా టర్నోవర్ రూ.552 కోట్లు, లాభం రూ.1.7 కోట్లు. ఇప్పుడు టర్నోవర్ రూ.5 లక్షల కోట్లు దాటగా, లాభం రూ.13,275 కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు. 2040 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించాలని బీపీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2035 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను నిర్మించాలని యోచిస్తోంది. ప్రస్తుతం సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 155 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 71 మెగావాట్ల సోలార్ ప్లాంట్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో 50 మెగావాట్ల రెండు విండ్ ఫారాల వంటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల కోసం సింగపూర్‌కు చెందిన సెంబ్‌కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో బీపీసీఎల్ ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో, బీనా రిఫైనరీ వద్ద 5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ యూనిట్‌ను ప్రారంభించింది. హైడ్రోజన్‌తో నడిచే బస్సులు, వీటీఓఎల్ విమానాల వంటి అత్యాధునిక ఆవిష్కరణలను కూడా సంస్థ అన్వేషిస్తోందని ఆయన తెలిపారు.

# పిన్నెల్లి బ్రదర్స్‌కు వరుస కష్టాలు

**గుంటూరు :** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరోసారి జైలుకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టులో పిన్నెల్లి సోదరులకు ఎదురుదెబ్బ తగలడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు పల్నాడు పోలీసులు సిద్ధమయ్యారు. పల్నాడు జిల్లాలో జరిగిన జంట హత్య కేసుల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి ఇద్దరూ నిందితులుగా ఉన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలానికి చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్య కేసులో వీరిద్దరూ ఏ6, ఏ7 నిందితులుగా పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు. అయితే రాజకీయ కక్ష సాధింపు తోనే తమపై అక్రమ కేసులు బనాయించారని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో వారికి ముందస్తు బెయిల్ లభించింది. గతంలో ఎన్నికల సందర్భంగా ఈవీఎం బాక్సులను ధ్వంసం చేయడంతో పాటు పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు అధికారిపై దాడికి యత్నించిన కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నెల్లూరు జిల్లా జైలులో కొన్ని నెలల పాటు ఉండి శిక్ష అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే ఆ తర్వాత పల్నాడు జిల్లాలో జరిగిన జంట హత్య కేసులో కూడా వీరిని నిందితులుగా చేర్చడంతో ముందస్తు బెయిల్ ను హైకోర్టు నుంచి తెచ్చుకున్నారు. అయితే ఈరోజు పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ ను హైకోర్టు కొట్టివేసింది. పల్నాడు జిల్లాలో జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరుల కుట్ర ఉందని ప్రభుత్వం తరుపున న్యాయవాదులు వాదించారు. వీరు ఒక రెస్టారెంట్ లో సమావేశమై హత్యకు కుట్రపన్నారని, ఫోన్ లో కూడా మాట్లాడారని, టెక్నికల్ ఎవిడెన్స్ కూడా ఉందని న్యాయస్థానానికి న్యాయవాదులు చెప్పారు. వాస్తవాలు బయటకు రావాలంటే పిన్నెల్లి సోదరులను అదుపులోకి



తీసుకుని విచారిస్తే తప్ప వెల్లడి కావని వాదించారు. వారిద్దరిపై రౌడీషీట్ కూడా ఉందని, గతంలో నేర చరిత్ర కూడా ఉందని చెప్పడంతో హైకోర్టు ముందస్తు బెయిల్ ను కొట్టివేసింది.

## స్టీల్ ప్లాంట్‌పై కూటమి నేతల దొంగ బుద్ధి బట్టబయలు

-మొదటిపేజీ తరువాయి

స్టీల్ ప్లాంట్ పోరాటం కోసం ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాము. పోరాటంలో ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి జిల్లా నేతల అభిప్రాయాలను కూడా తీసుకుంటాము. కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం. మా పార్టీ కార్పొరేటర్ల పోరాటంతో %+ఎవీజ%లో స్టీల్ ప్లాంట్‌పై తీర్మానం చేయించారు. విశాఖ ఉక్కు ప్రజల అందరి హక్కు. 32 మంది ప్రాణ త్యాగంతో స్టీల్ ప్లాంట్ ఏర్పడింది. ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుంటే కూటమి నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్లాంట్‌పై కూటమి నేతల దొంగ బుద్ధి బయట పడింది. ప్లాంట్ కోసం కూటమి నేతలు గతంలో దొంగ దీక్షలు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మొదటి నుంచి వైఎస్ జగన్‌ది ఒకే మాట.. ప్రైవేటీకరణ జరగకూడదు అని చెప్పారు. ఎలాంటి పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే తాను వచ్చి పోరాటంలో పాల్గొంటానని జగన్ చెప్పారు. పవన్ కళ్యాణ్ గతంలో ఎంపీలు స్టీల్ ప్లాంట్ కోసం ఉప్పు కారం తినాలని మాట్లాడారు. ఈ రోజు ఉప్పు కారం ఎవరికి పంపుతారు. ఎవరు తినాలి ఉప్పు కారం.. అది పవనే చెప్పాలి. వైజాగ్ వచ్చి స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ కోసం ఎందుకు ప్రధాన మంత్రితో మాట్లాడలేదు. వైఎస్ జగన్ ధైర్యంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని ప్రధాని మోదీని కోరారు' అని గుర్తు చేశారు.

## తెదేపాలో ఉన్నందుకు గర్విస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

అనంతరం 21 మందికి రూ.45 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జెండా కర్రే ఆయుధం

-మొదటిపేజీ తరువాయి

తాను ఈ సమావేశం పెట్టానని పవన్ కల్యాణ్ తెలిపారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పోరాటాల పురిటిగడ్డ తెలంగాణలో జనసేన పార్టీ ఆవిర్భవించిందని పవన్ కల్యాణ్? గుర్తు చేశారు. ఈ 11 ఏళ్ల ప్రయాణంలో ఏపీలో నిలదొక్కుకున్నామని, వందశాతం స్ట్రైక్‌రేట్‌తో దేశంలోనే చరిత్ర సృష్టించామని తెలిపారు. ఇంత మంది ఎమ్మెల్యేలతో నిలబడేందుకు తనకు పుష్కర కాలం పట్టిందని పవన్ కల్యాణ్ అన్నారు. పదవి, అధికారం అనే ఆశ లేకుండా మన దేశం, మన మూలాలను పరిరక్షించుకోవాలనే సంకల్పం కార్యకర్తలకు ఉంటే జనసేన కచ్చితంగా నేషనల్ పార్టీ అవుతుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ఐదు విషయాలను పవన్ ప్రస్తావించారు. పార్టీని సంస్థాగతంగా నిర్మించేందుకు పార్టీ కార్యాలయం నుంచి మండల స్థాయి వరకు మానిటర్ చేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తాను ఎప్పుడూ నిస్వార్థంగానే పని చేసుకుంటూ వెళ్లానని, తన పని సత్ఫలితాలు ఇవ్వాలని కోరుకున్నానని పవన్ కల్యాణ్ అన్నారు. అందరూ బాగుండాలనేదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. కమ్యూనిజంను నినదించిన రష్యా ప్రజాస్వామ్య దేశంగా మారిందని పవన్ గుర్తు చేశారు. సెక్యూలరిజాన్ని తాము అర్థం చేసుకున్నామని అన్నారు. కమ్యూనిజం, సోషలిజం అన్ని అర్థం చేసుకున్న తర్వాతే పార్టీ ఏర్పాటు చేశామని తెలిపారు. సినిమాలు చేసి, డ్యాన్సులు చేసేవారికి అవగాహన ఉండదనుకుంటున్నారా అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. సంపూర్ణ అవగాహనతోనే తాము మాట్లాడామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని అన్నారు. గుండెల్లో ఉండే మాటే తూటా కావాలని సూచించారు. చివరగా నిలబడేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉంటే వారి వెన్నంటి ఉండి, నడిపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తనకు దశాబ్దకాలం ఇస్తే నాయకులుగా, దేశనిర్మాణంలో కీలక శక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానని కార్యకర్తలకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## ఆర్థిక ఇబ్బందులు తప్పవా?

-మొదటిపేజీ తరువాయి

సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్

**విశాఖపట్టణం :** ప్రముఖ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పుడు వైజాగ్‌లోనూ అడుగుపెట్టనుంది. సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతేనా.. ఆసియా ఖండంలోనే ఇది అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కానుంది. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసే అతిపెద్ద కేంద్రానికి సైతం విశాఖ వేదిక కానుంది. ఈ మేరకు గూగుల్‌కు చెందిన ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో వెల్లడించింది. గూగుల్ ప్రతిపాదన గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి డిజిటల్ హబ్‌గా దేశానికి గుర్తింపు వస్తుందని జాతీయ పెట్టుబడుల ప్రోత్సాహక, సమన్వయ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ఇన్వెస్ట్ ఇండియా ప్రకటనలో ఇప్పుడు యావత్ ప్రపంచం ఫోకస్ ఏపీపై నిలిచింది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, ఏఐ వర్క్‌ల పర్యావరణ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఈ డేటా సెంటర్ ఉపయోగపడనుంది. అంతేకాకుండా పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్.. దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. దీనివల్ల ఉగ్రమూక చేతిలోకి విలువైన డేటా చేరే అవకాశం తప్పుతుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్ మెరైన్ కేబుల్స్‌కు సరిపడా ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానిస్తుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది. పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించనుంది. అంతేకాకుండా డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ విద్యుత్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.20 వేల కోట్లు గూగుల్ ఖర్చు చేయనుంది. సముద్ర తీరం వెంట చిన్న హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా వచ్చే విద్యుత్‌ను గూగుల్ వినియోగించుకోనుంది.

# అడిషనల్ డీసీపీ ప్రసన్న కుమార్ సేవలు అభినందనీయం




- ప్రసన్న కుమార్ పదవి విరమణకు హాజరైన ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 31:** విజయవాడ అడిషనల్ (ట్రాఫిక్) డిసిపి ఏవి ఎల్ ప్రసన్నకుమార్ సేవలు అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రసన్న కుమార్ పదవి విరమణ సందర్భంగా విజయవాడలో కళ్యాణ మండపము నందు జరిగిన అభినందన సభకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ప్రసన్న కుమార్ కొత్తపేట నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రావులపాలెం లో ఎస్.ఐ గాను సర్కిల్ ఇన్ స్పెక్టర్ గాను అమలాపురంలో డీఎస్పీగా పనిచేశారని వివాదాలు తావివ్వకుండా హుందాగా పనిచేశారని ప్రసన్నకుమార్ సేవలను గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ ఉంటుంది కానీ తనకు రిటైర్మెంట్ ఉండదని వ్యక్తిగతంగా తన సేవలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ధర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, సలాది రామకృష్ణ, గుబ్బల మూర్తి, చల్లా ప్రభాకర్, మడిపేల్ల స్వామి, బండారు సత్తిరాజు, కొండ్రెడ్డి శ్రీనివాస్ తోపాటు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ పాల్గొన్నారు.

# మండపేట లో సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ -ఎమ్మెల్యే వేగుళ్ల

- తెలుగుదేశం పార్టీ మహిళలకు ఓ వరం
- కూటమి ప్రభుత్వం పై మహిళల ప్రశంసలు




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 31:**మండపేట లో స్త్రీ శక్తి పథకం పై మండపేట బస్టాండ్ వద్ద నిర్వహించిన సభకు నియోజకవర్గం నలుమూలల నుండి వేల సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. స్త్రీలు పెద్ద ఎత్తున తరలిరావడం తో బస్టాండ్ ప్రాంతం కిక్కిరిసిపోయింది. దీంతో స్థలం సరిపోక మహిళలు సమీప ప్రాంతాల్లో సర్దుకోవాల్సి వచ్చింది. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సభాధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పలువురు మహిళలు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబును ప్రశంసలతో ముంచెత్తారు. ఆనాడు అన్న ఎన్.టి.ఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వడంతో పాటు మహిళలకు వివిధ పదవుల్లో అధిక ప్రాధాన్యత, రాజకీయ రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. ఆయన తరువాత చంద్రబాబు అదే దారిలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు గుర్తింపు తీసుకువచ్చారన్నారు. పలు పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు విశేష కృషి చేశారన్నారు. తల్లికివందనం, ఉచిత గ్యాస్, స్త్రీ శక్తి, మహాశక్తి ఇలా ప్రతి పథకంలోనూ మహిళలను ప్రధాన భాగస్వాములు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళల పాలిట వరమని పేర్కొన్నారు. ముఖ్యంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మహిళల పట్ల ఎంతో గౌరవమర్యాదలు కనబరుస్తారని, అటువంటి వ్యక్తి మన ఎమ్మెల్యే కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ, మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నంద్యాల మీదుగా తిరుపతికి వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**అంకుశం న్యూస్ నంద్యాల ఆగస్టు 31:** నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా తిరుపతి పుణ్య క్షేత్రంకు తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి నుంచి తిరుపతి, మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి నుండి చర్లపల్లికి స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సెప్టెంబర్ 9 వ తేదీన ప్రారంభమౌతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు చర్లపల్లి బి తిరుపతిబిచర్లపల్లిస్పెషల్ ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ నెలలో 9 వ తేదీ నుండి నవంబర్ 25 వ తేదీ వరకు రైలు నెంబర్ 07013 ప్రతి మంగళవారం చర్లపల్లి లో రాత్రి 9:10 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు బుధవారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి కోవెలకంట్ల మీదుగా వెళుతుందనీ, రైలు నెంబర్ 07014 తిరుపతిబి చర్లపల్లి మళ్ళీ తిరుపతిలో ప్రతి బుధవారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 10:25 గంటలకు చేరుకొని చర్లపల్లికి బయలదేరి గురువారం ఉదయం 8:00 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 ట్రిప్పులు ఈ ప్రత్యేక వారాంతపు రైలు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ లోని రైలు ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను ఉపయోగించాలనిఆమె కోరారు.

## గణపతి నవరాత్రులు సందర్భం గా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 31:** పీరా రామచంద్రపురం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులతో నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమంలో అనపర్తి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి సౌజన్యంతో పూజా కార్యక్రమలో పాల్గొన్న సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులకి నోట్ బుక్ , పెన్,బిస్కట్ పాకెట్స్ ని ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనపర్తి %ూ×% శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడిని సాంప్రదాయ పద్ధతిలో నిమజ్జనం చేసిన జిల్లా ఎస్పీ దంపతులు...




**అంకుశం న్యూస్ నంద్యాల ఆగస్టు 31:** దేశవ్యాప్తంగా గణేష్ నవరాత్రులు కొనసాగుతున్నాయి. అంగరంగ వైభవంగా గణపతికి పూజలు చేస్తున్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో 05 రోజులుగా పూజలందుకున్న రక్షణ వినాయకుడిని సాంప్రదాయ పద్ధతిలో నేడు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా చేతులమీదుగా పూజలు చేసిన తర్వాత విఘ్నేశ్వరుడిని నిమజ్జనం చేసేందుకు మంగళ వాయిద్యాలతో అత్యంత వైభవంగా పోలీసు సిబ్బంది ఆనందోత్సవాలతో ఊరేగింపుగా నంద్యాల చెరువుకట్ట వద్ద గల వినాయక ఘాట్ వద్దకు చేరుకోవడం జరిగింది. అనంతరం వినాయక ఘాట్ వద్ద జిల్లా ఎస్పీ దంపతుల పూజల అనంతరం నారికేళాలు సమర్పించి చిన్న చెరువుకట్ట వద్ద సాంప్రదాయ పద్ధతిలో నిమజ్జన కార్యక్రమం నిర్విఘ్నంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దంపతులతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మరియు ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా,మోహన్ రెడ్డి,సూర్యమౌళి, కంబగిరి



రాముడు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతలోసెప్టెంబర్ 01న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 31 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోలిసెప్టెంబర్ 01వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ పై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

నియామక పత్రాలు అందజేసిన ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 31:** రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామకుమార్ అన్నారు. మంత్రి సుభాష్ సూచనల మేరకు వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయం ఆదివారం జరిగిన జాబ్ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైన 32 మంది అభ్యర్థులకు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ నియామక పత్రాలు అందించారు. ఈ జాబ్ మేళాలో మదర్ సొన్ సుమీ కంపెనీ లో 27, ముత్తూట్ ఫైనాన్స్ లో 05 మొత్తం 32 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన వారందరూ చెన్నై, కాకినాడ, కోనసీమ జిల్లాలలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగ నిర్మూలన కోసం జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 32 మంది మంత్రి సుభాష్ కి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కి, కంపెనీ ప్రతినిధులకు, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలి -ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 31:** అనపర్తి మండలం రామవరంలో అనపర్తి నియోజకవర్గం మెడికల్ ఆఫీసర్స్ తో సమావేశమై, వరుస తుఫానుల నేపథ్యంలో ఎక్కడైన ప్రజలు అంటు వ్యాధులు,జ్వరాల భారీనా పడే అవకాశం ఉంది. ముందస్తు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## బై... బై...గణేశా

- అంగరంగ వైభంగా గణేశుడి నిమజ్జనం
- రెవిన్యూ, పోలీస్, పంచాయితీ, ఫైర్ విస్తృత సేవలు
- రెడ్డి నగర్ లడ్డు 2లక్షలు



**.పోరుమామిళ్ల, ఆగస్ట్ 31(అంకుశం పత్రిక):** పట్టణంలో ఆదివారం వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా ముగిసింది. మండపాల్లో కొలువుదీరి ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు అందుకొన్న గణ నాధులు భక్తుల కొళాహాలాల మధ్య నిమజ్జనం అయ్యేందుకు మలకత్తువ చెరువుకు చేరుకున్నారు. దారి వెంట డప్పులు, మేళతాలాలు, డిజెలు, డాన్సులు, పఠాసులు, ఈలలు, కేకలతో జై...గణేశా బై...గణేశా అంటూ యువత, పిల్లలు, కార్యక్రమాన్ని ఉర్రూతలూగించారు. పోరుమామిళ్ల తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి నిమజ్జన ప్రాంతాన్ని తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. మేజర్ పంచాయితీ సర్పంచ్ యనమల సుధాకర్ క్రేన్, లైటింగ్, జనరేటర్ లాంటివి ఏర్పాట్లు చేశారు. సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి తమ సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అగ్ని మాపకశాఖ కూడా తమ వంతు భాద్యత నెరవేర్చింది. మధ్యాహ్నం 4గంటలకు ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం రాత్రి 12 గంటల వరకు కొనసాగింది. అధికారులు, ప్రజలు అందరూ బై...బై... గణేషా అంటూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి వెనుతిరిగారు. వేలంపాటలో రెడ్డినగర్ గణేష్ లడ్డు రెండు లక్షలు పలికింది.

## బొజ్జ గణపయ్య లడ్డు ప్రసాద వేలం.



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 31:** పట్టణంలోని పలుచోట్ల గత కొన్ని రోజులుగా అన్ని వార్డులలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా ఆనవాయితీగా వస్తున్న లడ్డూ వేలాన్ని కూడా ఆసక్తి గల భక్తాదులు వేలంపాట పాడి లడ్డును దక్కించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని శారద నగర్ లో వినాయకుని లడ్డుకు వేలం నిర్వహించగా శంకర్ నాయక్ దంపతులు లక్షకు దక్కించుకున్నారు. అదేవిధంగా చంద్రబాబు నగర్ లో వేలం పాటలో ఎల్ బాలు నాయక్ రూ.41,000 లతో లడ్డును దక్కించుకున్నారు. మొత్తం మీద వినాయకుని యొక్క భక్తికి నిదర్శనంగా ఈ లడ్డు వేలం పాటలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఏది ఏమైనా దేశమంతటా హిందువులు పవిత్రంగా జరుపుకునే పండుగలు వినాయక చవితి పండుగ ఒకటి అని, ఇది హిందూ ఐక్యమత్యాన్ని తెలియజేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## ఊరూరా బాల గణపతి ల నిమజ్జనాలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 31:** అనపర్తి పాత ఊరులోని శివాలయం ఎదురుగా చిన్నారులు నెలకొల్పిన బాల గణపతిని ఘనంగా ఐదు రోజులు పూజా కార్యక్రమం నిర్వహించి నేడు ఆదివారం కావడంతో అందరికీ సెలవు కావడంతో తల్లిదండ్రులు దగ్గరుండి పురవీధుల్లో ఊరేగించి బ్రాహ్మణరేవులో నిమజ్జోత్సవం చేశారు. బిక్కవోలు మండలం పందలపాక వెలంపేట శ్రీ కట్టమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న బాలగణపతికి గణపతి ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు చేసి అన్నసమారాధన నిర్వహించిన అనంతరం చిన్నారులు మహిళలు యువకులు కలిసి తీన్మార్ డబ్బులతో గణపయ్యను ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.అధిక సంఖ్యలో చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ హిట్

- స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- అనంతపురం రూరల్ మండలంలో మహిళలతో భారీ ర్యాలీ
- డ్వాక్రా మహిళలకు రూ.23కోట్ల రుణాల పంపిణీ





**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 31:** వైసీపీ నాయకులకు కళ్లు, చెవులు ఉన్నా... కనపడలేదు, వినపడలేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ పేరుతో అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో స్త్రీశక్తి పథకం విజయోత్సవ ర్యాలీ అనంతరం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో కలిసి పాపంపేట జియో ఆఫీస్ నుండి జొన్న ఐరన్ మార్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలంతా సూపర్ సిక్స్-సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతపురం రూరల్ మండలంలోని డ్వాక్రా మహిళలకు 23కోట్ల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మండల పరిధిలో మొత్తం 236సంఘాలు ఉండగా.. 1700మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా సంతోషం కనిపిస్తోందన్నారు. మహిళల విద్యాభివృద్ధికి 2004 లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని.. సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించామన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ఒకేసారి వెయ్యి పెంచి 4 వేల రూపాయలు పింఛన్, ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 13వేల ఆర్థిక సాయం, అన్నదాత సుఖీభవ మొదటి విడతగా 7 వేలు, దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా 16వేల 347 టీచర్ పోస్టులు ఇచ్చామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. మహిళలకు ఎప్పుడూ లేని విధంగా రుణాలు ఇస్తున్నారని సునీత అన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి పనులు చేస్తుంటే సైకో జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఇష్టమొచ్చినట్టు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజైనా ధైర్యంగా ఇలా జనంలోకి వచ్చారా అని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రభుత్వం పై నిత్యం విష ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మేము పథకాలు ఇచ్చామో లేదో మీ ఇంట్లో పని చేసే వారిని అడిగినా చెబుతారన్నారు. పార్టీలకతీతంగా ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తున్నామని.. త్వరలోనే ప్రతి మహిళకు 1500అందించే పథకం కూడా ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సునీత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం మార్గంలో కురుగుంట వరకు మహిళలతో మాట్లాడుతూ జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వలన ఎంత మేర మీకు లబ్ధి కలుగుతోందన్నది ఆరా తీశారు. మహిళలు ఈ పథకంపై సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు...

# కళాశాల అభివృద్ధికి కృషి చేద్దాం.!

**- ప్రిన్సిపాల్ సామ్యూల్ డేవిడ్ రాజ్**




**పోరుమామిళ్ల,ఆగస్ట్ 31(అంకుశం పత్రిక):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (యూజిసి) న్యాక్-బి గ్రేడ్ సాధించిన సందర్భంగా సిపిడిసి, అల్మిని, మీడియా ప్రతినిధులతో కలిసి కళాశాల ప్రిన్సిపల్ శామ్యూల్ డేవిడ్ రాజ్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...కళాశాల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం అన్నారు, ఈ సమిష్టి కృషి వల్లే మనం నాక్- బి గ్రేడ్ స్థాయిలో నిలిచామన్నారు. నాక్ గుర్తింపు కోసం అనేక రకాలుగా శ్రమించాల్సి వచ్చింది అన్నారు. ఆరోజుల్లో పెద్దలు డిగ్రీ కళాశాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 48.65 ఎకరాల స్థలం ఏర్పాటు చేశారని, అందులో 5 ఎకరాలు కస్తూరిభా బాలికల కళాశాలకు పోగా 43.65 ఎకరాలు డిగ్రీ కళాశాల కు రిజిస్టరై ఉందన్నారు. ప్రస్తుతం కళాశాలలో వున్న అధ్యాపక బృందం వివరాలు, అవసరమైన ఫ్యాకల్టీ వివరాలు తెలియచేశారు. అధ్యాపకులతోబాటు కళాశాల పూర్వ విద్యార్థులు, సిపిడిసి సభ్యులు, విలేఖరులు అందిస్తున్న సహకారం మరువలేం అన్నారు. కళాశాల అభివృద్ధికి 5 కోట్లు ప్రభుత్వ నిధులు మంజూరు కావడం జరిగిందని, అందులో 3కోట్ల 50 లక్షలు నూతన బిల్డింగ్ ల నిర్మాణానికి, 1కోటి 50 లక్షలు కంప్యూటర్లకు, పాత బిల్డింగ్ ల మరమ్మత్తులకు, విద్యుత్తు, ఫర్నిచర్, బొటానికల్ గార్డెన్ తదితర అవసరాలకు ఖర్చు చేయడం జరుగుతుంది అన్నారు. కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లు తక్కువగా వున్నాయని అన్నారు. హాస్టల్ వసతి లేకపోవడం, బస్సుల సమస్య, పట్టణానికి కళాశాల దూరంగా ఉండడం వల్ల కూడా అడ్మిషన్లు పెరగడం లేదని అనుకుంటున్నాం అన్నారు. కళాశాల అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తున్న ప్రిన్సిపాల్ సామ్యూల్ డేవిడ్ రాజ్ ను పలువురు అభినందించారు. మీడియా తరపున ది జర్నలిస్ట్ దిన పత్రిక విలేకరి నరసింహులు మాట్లాడుతూ... నిర్వీర్యమైపోతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బాగు చేయడానికి ప్రిన్సిపాల్ రూపంలో వచ్చిన గొప్ప వ్యక్తి శామ్యూల్ డేవిడ్ రాజ్ అన్నారు. మీడియా తరపున ప్రతి క్షణం అండగా ఉంటూ కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిడిసి అధ్యక్షుడు సుధాకర్, అల్మిని అధ్యక్షుడు అచ్యుత నారాయణ, ఉపాధ్యక్షులు ఎంబడి ఈశ్వర్, కళాశాల అధ్యాపకురాలు సులోచన, పాఠశాల ఉపాధ్యాయులు దాదాపీర్, సగిలి ప్రసాద్ రావు, రామకృష్ణారెడ్డి, వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించటమే కేశినేని ఫౌండేషన్ లక్ష్యం





- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విజయవాడ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు : - కేశినేని వెంకట్
- ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్

**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 31:** వికసిత్ పంచాయతీలో భాగంగా ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెట్ క్రీడాకారులకు వారి ప్రతిభ చూపించుకునే అవకాశం కలిగింది. సమగ్ర గ్రామీణాభివృద్ధితో పాటు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించటమే లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో జరగనుంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ వర్సెస్ కింగ్ ఆఫ్ బోడవాడ జమ్మవరం యూత్ జట్లు తలపడ్డాయి. ఈ ఫైనల్ మ్యాచ్ లో ఆరు వికెట్ల తేడాతో కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ టీమ్ పై 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ గెలిచింది. ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ టోర్నమెంట్ విజేతగా నిలిచిన 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ కి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విన్నర్ ట్రోఫితో పాటు రూ.10,116ల నగదు పురస్కారం అందజేశారు. రన్నర్ జట్టు కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ కి ట్రోఫి తో పాటు రూ.7,116ల నగదు పురస్కారం అందజేశారు. ఇక 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ కి చెందిన రవికాంత్ కి ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్, కింగ్స్ ఆప్ బోధవాడ టీమ్ కి చెందిన రవితేజ కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్, అదే టీమ్ కి చెందిన విజయ్ కి బెస్ట్ బౌలర్ అవార్డ్ లభించింది. వీరికి షీల్డ్ తో పాటు వెయ్యి రూపాయలు నగదు పురస్కారం అందజేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఆడిన 20 క్రికెట్ జట్లకు కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ ఒక్కొక్క టీమ్ కి ఒక క్రికెట్ కిట్ అందించారు. అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో ఆడిన క్రికెట్ టీమ్స్ కి అభినందనలు తెలిపారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా అందించిన క్రికెట్ కిట్స్ తో మరింతగా మరింత ప్రాక్టీస్ చేసి విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కావటం ఎన్టీఆర్ జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లా తో పాటు విజయవాడ రూరల్ మండలాల్లోని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విజయవాడ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేశారని, ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందిపుచ్చుకుని వారి కెరియర్ లో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ కుంద్రుకుంట గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాజులూరు గ్రామంలో మెగారక్తదాన శిబిరంలో పాల్గొన్న వేగుళ్ళ లీలాకృష్ణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 31:** సెప్టెంబర్ 2వ తేదీన జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రామచంద్రపురం నియోజకవర్గం, కాజులూరు గ్రామంలో అన్యం శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ముఖ్య అధితిగా రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు లీలాకృష్ణ కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన దాతలు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృషి, దీక్ష, పట్టుదల, ఆయన సొంతం!

**పట్టుదల తో ఉంటే ఏదైనా సాధించవచ్చు..**

**ధర్మవరం ఆర్. డి. ఓ. ఏ. మహేష్**



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 31:** పట్టుదల, అకుంఠిత దీక్ష, జీవితంలో లక్ష్యం అనే వాటితో ఏదైనా సాధించవచ్చునని ధర్మవరం ఆర్డీవో మహేష్ రుజువు చేశారు. విద్య అనే పోరాటంలో ఎన్ని కెరటాలు ఎదురైనా, ఎదు రెడ్డి తన లక్ష్యాన్ని సాధించుకున్నారు. సడలని సంకల్పంతో శ్రమించి జీవితములో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. అంతేకాకుండా చదువు ముగించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో కూడా తమకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రస్తుత ధర్మవరం ఆర్డీవో చిత్తూరు జిల్లా, నగిరి మండలం, నంబాకం గ్రామం నివాసంగా ఉన్నారు. వీరి తండ్రి గోపాల్ రెడ్డి, అమ్మ సరోజమ్మ వ్యవసాయ కుటుంబంలో ఉంటూ కుమారుని చదివించారు. తన స్వగ్రామంలో ఐదవ తరగతి వరకు చదివి డిగ్రీ వరకు నగరిలో చదివారు. తాను చదువుతున్న సమయంలోనే సెలవుల్లో ఉపాధి హామీ కూలి పనులకు వెలుతూ మరోవైపు ఇంటి వద్ద పిల్లలకు ట్యూషన్లు చూపుతూ వచ్చిన డబ్బుతో ఫీజులు కట్టుకునేవారు. తదుపరి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతిలో పీజీ, సిహెచ్డి పూర్తి చేశారు. తన కుటుంబం పేదరికంలో ఉన్నా కూడా, చదువుపై ఉన్న పట్టుదలతో సొంతంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. అనంతరం పాలిటెక్నిక్ అధ్యాపకులుగా ఉద్యోగాన్ని కూడా సంపాదించారు. ఒకపక్క ఉద్యోగం చేస్తూనే గ్రూపు వన్ కు సిద్ధమయ్యారు. దీంతో తన పట్టుదలతో అదృష్టాన్ని వరించింది. 2022లో ఉత్తీర్ణత సాధించి ఆర్డిఓ ఉద్యోగాన్ని కైవసం చేసుకున్నారు. తదుపరి విజయవాడలో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించి, అక్కడ అందరి మన్ననలతో పాటు మంచి గుర్తింపు కూడా పొందారు. 2024 అక్టోబర్లో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఆర్డిఓ గా విధులలో చేరారు. తన డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో ఏ సమస్య వచ్చినా, దానిని పరిష్కరించేంతవరకు ఆణిముత్యం కృషి చేస్తున్నారు. అంతేకాకుండా ధర్మవరం డివిజన్లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను కూడా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఎన్నో సమస్యలను కూడా పరిష్కరించిన అధికారిగా ఉన్నతాధికారుల వద్ద మంచి ప్రశంసలు కూడా పొందారు. అంతేకాకుండా తన సతీమణి కూడా ఇప్పటికీ తనకన్నా పై హోదాకు వచ్చేలోగా ప్రోత్సహిస్తున్నారు. మరి పట్టుదల, కృషికి తోడు భర్త ప్రోత్సహిస్తుండడం భవిష్యత్తులో సతీమణి కూడా మంచి ఉన్నతాధికారిగా ఎంపిక అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. యువ కెరటంగా, నేటి యూత్ ప్రపంచంలో ఆర్డిఓ గా ప్రభుత్వ ఉద్యోగం పొందడంతో పాటు ప్రజలందరికీ చట్ట ప్రకారం న్యాయాన్ని చేకూర్చే విధంగా ముందుకెళుతున్నారు. వచ్చిన ఒక సంవత్సరంలోనే ధర్మవరం డివిజన్లో ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం జరిగింది అని తమ తోటి ఉద్యోగులే చెబుతూ వారి వద్ద ప్రశంసలు కూడా అందుకున్నారు. దీన్నిబట్టి చూస్తే పేదరికానికి చదువు అడ్డంకి కాదు అని ఆర్డిఓ మహేష్ నిరూపించారు. అందుకే తన రెవెన్యూ డివిజన్లోని నూతనంగా చేరిన ఉద్యోగులకు, విధుల విషయంలో ఎన్నో సహాయ సహకారాలను అందిస్తూ, పలు సూచనలతో రెవెన్యూ డివిజన్ ను శ్రీ సత్య సాయి జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చేందుకు వారు విశేష కృషి చేయడం గమనార్హం.

## ధర్మవరంలో ఘనంగా గంధం వినాయక నిమజ్జనం కార్యక్రమం!

**పలు వీధులలో బొజ్జ గణపయ్యను ఊరేగింపు..**

**దాదాపు ఐదు గంటల పాటు గంధం వినాయకుడు ఊరేగింపు కార్యక్రమం..**




**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 31:** ధర్మవరం పట్టణంలోని కేశవ నగర్ నందు చేనేత ఎర్రజోడు లోకేష్, ఎర్రజోడు చంద్ర 160 కేజీల గంధం వినాయకుడిని ఏర్పాటు చేశారు. లోకేష్, చంద్ర మాట్లాడుతూ.. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా గంధంతో వినాయకుడిని తయారు చేస్తామన్నారు. వినాయకుడికి పసుపు, కుంకుమ, పండ్లు, గరిక, ప్రీతికరమైన ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించామన్నారు. ప్రత్యేక అలంకరణతో గంధం వినాయకునికి, లక్ష్మీ, సరస్వతికి పూజలు చేశారు. ఆదివారం గంధం వినాయకుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ వినాయకుని ట్రాక్టర్ పై ఉంచి పట్టణంలోని కేశవ నగర్, తేరు బజారు, అంజిమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీనగర్, కదిరి గేటు, శివానగర్ వరకు గంధం వినాయకుడని ఊరేగించారు. చిన్నారులు, మహిళలు, యువకులు ఒకరికొకరు రంగులు పూసుకొని, డాన్సులు చేస్తూ నిమజ్జనం కార్యక్రమం చేపట్టారు. గంధం వినాయకుని నిమజ్జనం కొరకు రోజ్ వాటర్ ను ఉపయోగించి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో లోకేష్, చంద్ర వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.